క్లుప్తంగా

విజేతలకు క్రికెట్ కిట్ల పంపిణీ



సచివాలయ సిబ్బందికి క్రికెట్ కిట్ ఇస్తున్న పుర్రె సురేష్‌యాదవ్

మల్కాపురం: ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా 59వ వార్డు ప్రాంత పరిధి నెహ్రూనగర్ సచివాలయం పరిధిలో నిర్వహించిన క్రికెట్ టోర్నీలో విజేత జట్టుకు సోమవారం ఇండస్ట్రియల్ ఏరియా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు పుర్రె సరేష్‌యాదవ్,వార్డు కార్పొరేటర్ పుర్రె పూర్ణశ్రీ,వార్డు పార్టీ అధ్యక్షుడు రేవళ్ల సత్యనారాయణ అభినందించి వారికి క్రికెట్ కిట్,టీ షర్టులు అందించారు. కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది,గృహసారథులు,సచివాలయాల కన్వీనర్లు పాల్గొన్నారు.

పరుగు పందెంలో కనకరాజు ప్రతిభ



కనకరాజుకు మెడల్ అందిస్తున్న అతిథులు

మల్కాపురం: మాస్టర్ అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ పోటీల్లో 60వ వార్డు ఇందిరాకాలనీ ప్రాంతానికి చెందిన ఆకుల కనకరాజు (70 సంవత్సరాలు) ప్రతిభ కనబరిచారు. 65–70 సంవత్సరాల మధ్య వయసు గల వారికి నిర్వహించిన పోటీల్లో భాగంగా 100 మీటర్ల పరుగు పందెంలో కనకరాజు రెండో స్థానంలో నిలిచారు. అలాగే 200 మీటర్ల పరుగు పందెంలో గోల్డ్ మెడల్, 400 మీటర్ల పరుగు పందెంలో సిల్వర్ మెడల్ సాధించారు. కనకరాజును వైఎస్సార్ సీపీ నాయకులు, అసోసియేషన్ ప్రతినిధులు అభినందించారు.

రుచికరంగా జగనన్న గోరు ముద్ద



జగనన్న గోరు ముద్ద గురించి విద్యార్థులను అడుగుతున్న గోపాలకృష్ణ

గోపాలపట్నం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన జగనన్న గోరు ముద్ద బాగుందని విద్యార్థులు చెప్పడం సంతోషంగా ఉందని 89వ వార్డు క్లస్టర్ అధ్యక్షుడు అయితంశెట్టి గోపాలకృష్ణ అన్నారు. యల్లపువానిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం మధ్యాహ్నం భోజనాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు. గతంలో మధ్యాహ్నం భోజనం అధ్వానంగా ఉండేదని ఇపుడు మెనూ మార్చడం వల్ల రుచికరంగా మారిందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి ఆయన కూడా భోంచేశారు రుచి చూశారు. కార్యక్రమంలో కార్యకర్తలు విజయ్, చరణ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం ఆకాంక్షలకు అనుగుణంగా ఏయూ అభివృద్ధి



మాట్లాడుతున్న ఏయూ వీసీ ఆచార్య సమత

ఏయూక్యాంపస్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆకాంక్షలకు అనుగుణంగా ఆంధ్ర విశ్వవిద్యాలయం అభివృద్ధికి నిరంతరం పని చేస్తున్నామని ఇన్‌చార్జి వీసీ ఆచార్య కె.సమత అన్నారు. సోమవారం తన కార్యాలయంలో వర్సిటీ అధికారులు, డీన్‌లతో ఆమె మాట్లాడారు. విద్యా రంగానికి అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పనిచేస్తున్నారని, ప్రతి కుటుంబం నుంచి ఉన్నత విద్యావంతులు రావాలని ఆశిస్తున్నారని చెప్పారు. దీనిని సాకారం చేసే దిశగా విశ్వవిద్యాలయంలో పటిష్ట బోధన వ్యవస్థతో నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. ఇటీవల ఏయూను సందర్శించిన బంగ్లాదేశ్ దౌత్య అధికారి ఏయూలో పటిష్ట బోధన వ్యవస్థను చూసి ప్రశంసించారని ఆమె చెప్పారు.

సంబరాల సంక్రాంతి

- ఉత్సాహంగా ముగ్గుల పోటీలు
- భోగి మంటలతో సందడి చేసిన విద్యార్థులు

గోపాలపట్నం: గోపాలపట్నం జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో సంక్రాంతి సంబరాలు అలరించాయి. సాంప్రదాయ దుస్తుల్లో విద్యార్థులు ముచ్చటగొలిపారు. భోగి మంటలు, ముత్యాల ముగ్గులు, గొబ్బెమ్మలతో సందడి చేసింది. హెచ్‌ఎం ఎస్తేర్ హెప్సిబా మాట్లాడుతూ ప్రతీ పండగకు ఒక విశేషం ఉంటుందని దాని గురించి నేటి తరం తెలుసుకోవాలన్నారు.

ఎంపీపీ స్కూల్‌లో...

లక్ష్మీనగర్ ఈ బ్లాక్ ఎంపీపీ స్కూల్‌లో నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో ఎంఈవోలు సోమేశ్వరరావు, దివాకర్ పాల్గొన్నారు. ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు వరలక్ష్మి, కమిటీ సభ్యులు బండి దుర్గేష్, శ్రీనివాసరావు, ఆదినారాయణ పాల్గొన్నారు.

91,92 వార్డుల్లో..

వైఎస్సార్‌సీపీ పశ్చిమ సమన్వయ కర్త ఆడారి ఆనంద్‌కుమార్ నిర్వహిస్తున్న సంక్రాంతి సంబరాల్లో భాగంగా 91,92వ వార్డుల్లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. జీవీఎంసీ కోఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు పరిశీలించారు. 91వ వార్డు పాతగోపాలపట్నం, 92వ వార్డు పద్మనాభనగర్‌లో మహిళలు పోటాపోటీగా ముగ్గులు వేశారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు గుణిశెట్టి శ్రీనివాసరావు, అప్పలస్వామి నాయుడు, నాయకులు పొట్నూరి శంకరరావు, బల్లంకి వెంకటరావు, అప్పలరాజు, నీలాపు శ్రీనివాస రెడ్డి, సాలాపు మారయ్య, కంపర సత్తిబాబు, గొంతిన నాగరాజు, నీలాపు శ్రీనివాసరెడ్డి, నీలాపు లోకేష్ రెడ్డి, బల్లంకి ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు



మల్కాపురం వద్ద జరిగిన ముగ్గుల పోటీల్లో పాల్గొన్న బాలికలు

మల్కాపురం: సంక్రాంతి సందర్భంగా వైఎస్సార్ సీపీ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో సోమవారం వార్డు స్థాయిలో నిర్వహించిన ముగ్గుల పోటీలకు విశేష స్పందన లభించింది. మూడు కేటగిరీల్లో నిర్వహించిన పోటీల్లో బాలికలు, మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. సంప్రదాయం ఉట్టిపడేలా పోటాపోటీగా ముగ్గులు వేశారు.

58వ వార్డు పిలకవానిపాలెంలో నిర్వహించిన పోటీల్లో సుమారు 60 మంది మహిళలు పాల్గొని వివిధ ముగ్గులు వేశారు. పోటీలను ఆ ప్రాంత వైఎస్సార్‌సీపీ నాయకులు దాట్ల శ్రీనివాసరాజు,చుక్క వరలక్ష్మి తదితరులు పర్యవేక్షించారు.

59వ వార్డు హిమాచల్‌నగర్‌లో నిర్వహించిన పోటీల్లో సుమారు 65 మంది మహిళలు పాల్గొని వివిధ రకాల ముగ్గులు వేశారు. పోటీలను ఇండస్ట్రియల్ ఏరియా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు పుర్రె సురేష్‌యాదవ్, వార్డు పార్టీ అధ్యక్షుడు రేవళ్ల సత్యనారాయణ పర్యవేక్షించారు.



58వ వార్డులో ముగ్గులు వేస్తున్న యువతులు

60వ వార్డు పరిధిలో జరిగిన పోటీల్లో సుమారు 50 మంది మహిళలు పాల్గొన్నారు. పోటీలను వార్డు కార్పొరేటర్ పి.వి.సురేష్,మహిళా నాయకురాలు మళ్ల ధనలత,వార్డు పార్టీ అధ్యక్షుడు ఆడారి హరీష్ పర్యవేక్షించారు.

61వ వార్డు మల్కాపురంలో నిర్వహించిన పోటీలను వార్డు కార్పొరేటర్ కొణతాల సుధ పర్యవేక్షించారు. కార్యక్రమంలో వార్డు పార్టీ అధ్యక్షుడు జీ.వి.ఎస్.ఎన్.రాజు (కేబుల్ వాసు) తదితరులు పాల్గొన్నారు.

సింధియా: వైఎస్సార్‌సీపీ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ సహాయ సహకారాలతో నిర్వహిస్తున్న సంక్రాంతి సంబరాల్లో భాగంగా సోమవారం పలు వార్డులో ముగ్గుల పోటీలు నిర్వహించారు. జీవీఎంసీ 63వ వార్డు కాకరలోవలో నిర్వహించిన ముగ్గుల పోటీలను క్లస్టర్ అధ్యక్షుడు కలిదిండి బద్రీనాథ్ పర్యవేక్షించారు. మహిళలను ప్రోత్సహించాలనే లక్ష్యంతో మూడు రోజుల పాటు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి పిలక రామ్మోహనరెడ్డి, వార్డు అధ్యక్షుడు సోమాధుల సురేష్ పాల్గొన్నారు.

- జీవీఎంసీ 62వ వార్డు దుర్గానగర్ క్రీడా మైదానంలో నిర్వహించిన ముగ్గుల పోటీలను వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు పర్యవేక్షించారు.
- 40వ వార్డులో సందడి వాతావరణంలో ముగ్గుల పోటీలు ప్రారంభమయ్యాయి. వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు పోటీలను ప్రాంభించారు. గెలుపొందిన మహిళలు నియోజకవర్గ స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

ఉత్సాహంగా ముగ్గుల పోటీలు

విశాఖ విద్య: జీవీఎంసీ 90వ వార్డు రెడ్డివీధి రామాలయం వద్ద సోమవారం నిర్వహించిన ముగ్గుల పోటీల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొపాకపనే. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ సహకారంతో సంక్రాంతి సంబరాల్లో భాగంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీల్లో పాల్గొన్న వారికి రంగులు, ఇతర సామగ్రిని వైఎస్సార్ సీపీ వార్డు నాయకులు నమ్మి శ్రీను, చుక్క ప్రసాదరెడ్డి అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రటరీ విజయ వినీత తదితరులు పాల్గొన్నారు.



భోగి మంట వద్ద విద్యార్థులు, ఉపాధ్యాయుల నృత్య హేల



గోపాలపట్నం బాలికల హైస్కూల్‌లో సంక్రాంతి సంబరాలు



అలరించిన విద్యార్థుల ప్రదర్శన



62వ వార్డులో ముగ్గులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ లక్ష్మణరావు



ముగ్గులు వేస్తున్న మహిళలు



లక్ష్మీనగర్ ఈ బ్లాక్ ఎంపీపీ స్కూల్‌లో మాట్లాడుతున్న ఎంఈవో సోమేశ్వరరావు

సంక్షేమ ప్రదాత సీఎం జగన్

- మాట ఇస్తే నిలబెట్టుకునే నిజమైన నాయకుడు
- బెహరా భాస్కరరావు

గోపాలపట్నం: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ ప్రదాత అని జీవీఎంసీ కోఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు అన్నారు. మాట ఇచ్చారంటే నిలబెట్టుకునే నిజమైన నాయకుడని కొనియాడారు. అంచెలంచెలుగా పింఛన్ పెంచుతానని మాట ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్ ఆ మాట ప్రకారమే పింఛన్‌ను రూ.3000కు పెంచారన్నారు. జీవీఎంసీ 89, 90, 91, 92 వార్డుల పరిధిలోని లబ్ధిదారులకు కొత్తగా మంజూరైన పెన్షన్లను గోపాలపట్నం కుమారి కల్యాణ మండపంలో సోమవారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో రాష్ట్ర దేశంలోనే మొదటి స్థానంలో ఉందన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండింటికీ ప్రాధాన్యం ఇస్తున్నారని చెప్పారు. పోర్టులను అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే చెందుతుందన్నారు. విశాఖను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారన్నారు. ఇవన్నీ సీఎం జగన్ మాత్రమే చేయగలరన్నారు. గతంలో మోసపూరిత మాటలతో అధికారంలోకి వచ్చిన నాయకులు ఎలా మోసం చేశారో గుర్తు చేసుకోవాలని హితవు పలికారు. అలాగే, మాటపై నిలబడే నేతకు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో ఏపీడీ శ్రీరామ్, వైఎస్సార్‌సీపీ వార్డు అధ్యక్షుడు గుణిశెట్టి శ్రీనివాసరావు, అప్పలస్వామి నాయుడు, అయితంశెట్టి రేణుకా గోపాల కృష్ణ, నమ్మి వెంకటకృష్ణ మూర్తి యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ ఆళ్ల పైడిరాజు, వార్డు నాయకులు బూరెడ్డి గోపి, దేరెడ్ల సత్యనారాయణ రెడ్డి, చుక్క పైడిరాజు రెడ్డి, ఊటపల్లి గోవిందు తదితరులు పాల్గొన్నారు.



కుమారి కల్యాణ మండపంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న బెహరా భాస్కరరావు

పింఛన్... ఆనందం పెంచెన్

సింధియా: రాష్ట్ర ప్రభుత్వం పెంచిన పింఛన్ నగదుతో పాటు కొత్తగా అర్హత సాధించిన పలువురు లబ్ధిదారులకు పింఛన్ సొమ్ము పంపిణీ పండగ వాతావరణంలో సాగుతోంది. జీవీఎంసీ 63వ వార్డులో వైఎస్సార్ టీయూసీ అధ్యక్షుడు కలిదిండి బద్రీనాథ్ లబ్ధిదారులకు పింఛన్ నగదు అందజేశారు. కార్యక్రమంలో వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి పిలక రామ్మోహనరెడ్డి, వార్డు అధ్యక్షుడు సోమాధుల సురేష్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

- జీవీఎంసీ 62వ వార్డు పరిధిలోని సామాజిక పింఛన్లతో పాటు నూతన పింఛన్లను వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు సోమవారం అందజేశారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు భీశెట్టి గణేష్, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.
- జీవీఎంసీ 40వ వార్డు ఏకేసీకాలనీ సచివాలయంలోని పరిధిలోని లబ్ధిదారులకు వార్డు కార్పొరేటర్ గుండపునాగేశ్వరరావు పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సచివాలయ వెల్ఫేర్ సెక్రటరీ రాజబాబు, యువజన విభాగం అధ్యక్షుడు గంటా వర్మ, ఇతర నాయకులు పాల్గొన్నారు.



కార్యక్రమానికి హాజరైన మహిళలు, నాయకులు

మల్కాపురం: నిరుపేదల సేవలో తమ ప్రభుత్వం తరిస్తుందని 60వ వార్డు కార్పొరేటర్ పి.వి.సురేష్ అన్నారు. వార్డు పరిధిలో నూతన పింఛన్లు పంపిణీ చేశారు. వార్డు పార్టీ అధ్యక్షుడు ఆడారి ఆనంద్‌కుమార్,క్లస్టర్ అధ్యక్షుడు అంగ రామ్‌ప్రసాద్,జేసీఎస్ కన్వీనర్ పల్లా కన్నబాబు పాల్గొన్నారు.అలాగే 59,61వ వార్డు పరిధిలో నూతన పింఛన్లను కార్పొరేటర్లు పుర్రె పూర్ణశ్రీయాదవ్,కొణతాల సుధ అందించారు.



పింఛన్ అందజేస్తున్న కార్పొరేటర్ నాగేశ్వరరావు



లబ్ధిదారులకు పింఛన్ అందజేస్తున్న కలిదిండి బద్రీనాథ్



పింఛన్ అందజేస్తున్న కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు



కొత్త పింఛన్లు అందిస్తున్న కార్పొరేటర్ పి.వి.సురేష్

పెద్ద కొడుకులా సీఎం జగన్



ఇంటికి పెద్ద దిక్కు కోల్పోయిన నాకు ముఖ్యమంత్రి జగన్ బాబు పెద్ద కొడుకుగా అనిపిస్తున్నారు. కొత్తగా పింఛను మంజూరు చేసి, రూ.3000 అందించారు. నాకు ఈ మొత్తం ఎంతో ఆసరా. చాలా ఆనందంగా ఉంది.

– షేక్ హసీనా శ్రీరామ్‌నగర్

ఆపద వేళ అండగా..



ఇబ్బందుల్లో ఉన్న నాకు సీఎం జగన్‌మోహన్ రెడ్డి పింఛన్ ఇచ్చి అండగా నిలిచారు. ఎవరి మీద ఆధారపడకుండా సమయానికి సంక్షేమ పథకాలు అందుతున్నాయి. ఆపద వేళ ఆర్థికంగా ఎంతో ఆదుకుంటున్నాయి. జగనన్న లాంటి ముఖ్యమంత్రి మళ్లీ రావాలి.

– రావాడ కల్యాణి బాజీ జంక్షన్

మా కుటుంబాల్లో వెలుగు



ఎన్నో సంక్షేమ పథకాల ద్వారా చేయూతనిచ్చి మా కుటుంబాల్లో వెలుగు నింపుతున్నారు. అన్ని ఖర్చులు పెరిగిపోతున్న సమయంలో సంక్షేమ పథకాలు మాకు ఎంతో అండగా ఉంటున్నాయి. పేదల పక్షాన నిలిచిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. అటువంటి నాయకుడు మళ్లీ ముఖ్యమంత్రి కావాలి.

– నెట్టిమి శ్రీనివాసరావు జయప్రకాష్‌నగర్

పాత పెన్షన్ స్కీమ్ సాధనకు రిలే దీక్షలు

గోపాలపట్నం: పాత పెన్షన్ స్కీమ్ సాధించి తీరుతామని నేవల్ ఆర్మమెంట్ సివిలియన్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సాలాపు మారయ్య అన్నారు. నేవల్ ఆర్మమెంట్ డిపో (ఎన్‌ఏడీ) మెయిన్ గేటు వద్ద రిలే నిరాహార దీక్షలను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేషనల్ ట్రేడ్ యూనియన్ పిలుపు మేరకు ఈ దీక్షలు చేపట్టామన్నారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు దీక్షలు కొనసాగుతాయన్నారు. కార్మికులకు పెన్షన్ సామాజిక భద్రతనిస్తుందన్నారు. వృద్ధాప్యంలో వారి బ్రతుకులను అంధకారంలో పడవేయవద్దని కోరారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో కార్మికులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



ఎన్‌ఏడీ మెయిన్ గేట్ వద్ద రిలే దీక్షల్లో పాల్గొన్న యూనియన్ నాయకులు

మై భారత్ వికసిత్ 2047 పోటీలకు విశేష స్పందన

బీచ్ రోడ్డు: నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో సోమవారం బీచ్‌రోడ్డులోని యూత్ హాస్టల్స్‌లో నిర్వహించిన మై భారత్ వికసిత్ 2047 జిల్లా స్థాయి వక్తృత్వ పోటీలకు యువత నుంచి విశేష స్పందన లభించింది. ఈ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన వారిని రాష్ట్ర స్థాయికి ఎంపిక చేస్తామని జిల్లా అధికారి మహేశ్వర తెలిపారు. రాష్ట్ర స్థాయిలో మొదటి బహుమతి రూ.లక్ష, రెండో బహుమతి రూ.50వేలు, మూడో బహుమతి రూ.25వేలు అందజేస్తామన్నారు. జిల్లా నుంచి హర్షిత దేవగుప్తపు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికై నట్టు ఆమె తెలిపారు.



హర్షిత

త్వరితగతిన వినతుల పరిష్కారం

కంచరపాలెం: జ్ఞానాపురంలోని జీవీఎంసీ జోన్–5 కార్యాలయంలో సోమవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి 05 వినతులు అందాయి. అర్జీదారుల నుంచి వాటిని జోనల్ కమిషనర్ ఆర్.జి.వి.కృష్ణ స్వీకరించి ఆయా విభాగాల అధికారులకు అందజేశారు. ప్రజా వినతులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. టౌన్ ప్లానింగ్ విభాగానికి 04, ఇంజినీరింగ్‌కు 01, చొప్పున వినతులు అందినట్లు జెడ్సీ తెలిపారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్–1 టి.ఎస్.ఎన్.రాజు, సూపరింటెండెంట్–2 ఆర్.వి.రాజు, రెవెన్యూ ఆర్‌వోలు బాబురావు, రాజ్యలక్ష్మి, పబ్లిక్ హెల్త్ ఏఎంహెచ్‌వో డాక్టర్ ఎ.సునీల్‌కుమార్, ఎస్ఎస్ జనార్దన్, ఇంజినీరింగ్ ఈఈలు టి.ప్రసన్నరెడ్డి, మత్స్యరాజు, డీఈ భరణికుమార్, టౌన్ ప్లానింగ్ టీపీవో అసిస్టెంట్ అపరంజిత, టీపీఆర్‌వో ఏపీడీ పద్మావతి, వాటర్ వర్క్స్ ఈఈ శేఖర్, ఏఈ మోహన్ తదితరులు పాల్గొన్నారు.



అర్జీదారు సమస్యలు తెలుసుకుంటున్న జోన్–5 కమిషనర్ కృష్ణ

కుటుంబీకుల చెంతకు మహిళ

విశాఖ విద్య: జీవీఎంసీ 90వ వార్డు బుచ్చిరాజుపాలెంలోని జీవీఎంసీ షెల్టర్‌లో ఆశ్రయం పొందుతున్న జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన మహిళను సోమవారం ఆమె కుటుంబీలకు చెంతకు చేర్చారు. అనకాపల్లిలో జనసంచారం లేని ప్రదేశంలో విగతజీవిగా ఉన్న మహిళ గురించి స్థానికులు ఇచ్చిన సమాచారంతో జీవీఎంసీ షెల్టర్ మేనేజర్ ఎల్లేటి మమత ఆశ్రయం కల్పించారు. బుచ్చిరాజుపాలెం షెల్టర్‌లో తగిన వైద్యసేవలు అందించారు. కోలుకున్న తరువాత వివరాలు సేకరించారు. తన పేరు పంచమి అని, తనది జార్ఖండ్ రాష్ట్రమని చెప్పడంతో స్థానిక పోలీసుల సహకారంతో ఆమె కుటుంబీకులకు సమాచారం అందించారు. కంచరపాలెం సీఐ సమక్షంలో స్థానిక శ్రద్ధ ఫౌండేషన్ ద్వారా జార్ఖండ్ రాష్ట్రంలోని ఆమె కుటుంబీకుల చెంతకు చేర్చారు.



మహిళను ఫౌండేషన్ సభ్యులతో పంపిస్తున్న మమత

కాలుష్య రహిత విశాఖ లక్ష్యం

సైకిల్‌పై విధులకు హాజరైన జీవీఎంసీ కమిషనర్

దాబాగార్డెన్స్: కాలుష్య రహిత విశాఖ లక్ష్యంగా.. పర్యావరణ పరిరక్షణ దిశగా జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ సోమవారం బంగ్లా నుంచి జీవీఎంసీ ప్రధాన కార్యాలయానికి సైకిల్‌పై వెళ్లారు. విధులు అనంతరం నడక మార్గాన ప్రధాన కార్యాలయం నుంచి బంగ్లాకు చేరుకున్నారు. కాలుష్య నియంత్రణకు కనీసం వారంలో ఒక రోజు నగర ప్రజలు తమ సొంత వాహనాలు విడిచి ప్రజా రవాణా వ్యవస్థను ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా కమిషనర్ కోరారు.



బంగ్లా నుంచి ప్రధాన కార్యాలయానికి సైకిల్‌పై వస్తున్న కమిషనర్ సాయికాంత్ వర్మ

ఉక్కు ఉద్యమం భావితరాలకు స్ఫూర్తి

కూర్మన్నపాలెం: స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోసం చేస్తున్న ఉద్యమం భావి తరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందనిఉక్కు పరిరక్షణ, పోరాట కమిటీ నాయకులు అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షల్లో 1061వ రోజు సంస్థకు చెందిన ఆర్‌ఎంహెచ్‌పీ విభాగ కార్మికులు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయిస్తే ఉత్పత్తిలో దేశంలో నంబర్ వన్ పరిశ్రమగా ఎదుగుతుందన్నారు. సరిపల్లి ఇసుక రీచ్, గర్భం మాంగనీస్ గనుల లీజును పునరుద్ధరించాలనే డిమాండ్‌తో విజయనగరం జిల్లాలోని డిస్ట్రిక్ట్ మైనింగ్ అండ్ జూలాజికల్ కార్యాలయం వద్ద చేపట్టిన ధర్నాకు కూర్మన్నపాలెం దీక్ష శిబిరం నుంచి నాయకులు తరలివెళ్లారు. శిబిరంలో పోరాట కమిటీ నాయకులు, ఇతర కార్మికులు పాల్గొన్నారు.



దీక్షలో పాల్గొన్న పోరాట కమిటీ నాయకులు